జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్



## భల్లూకం..
## జర భద్రం కొడుకో

-బోథ్ అటవీ ప్రాంతంలో ఎలుగుబంటి సంచారం
-మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో పలువురు పై దాడి
-అడవి సమీప గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
-అడవిలోకి ఎవరు వెళ్ళవద్దు
-ప్రమాదం బారిన పడే అవకాశం
-ఉపాధి హామీ కూలీలు పశువుల కాపర్లు జాగ్రత్తగా ఉండాలి
-అడవిలోకి ఎవరికి అనుమతి లేదు
-బోథ్, అటవీ క్షేత్ర అధికారి టి. ప్రణయ్


10




# ప్రశాంతంగా పోలింగ్

### మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 64.90 శాతం పోలింగ్

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం నిర్వహించిన ఎన్నికల్లో సాయంత్రం ఐదు గంటల వరకు 64.9 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా అదరపు ఎన్నికల అధికారి ప్రకటించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 60 వార్డుల్లో మొత్తం 1,81,778 మంది ఓటర్లు ఉండగా, ప్రతి రెండు గంటలకు ఒకసారి డివిజన్ వారీగా పోలింగ్ శాతాన్ని నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ సమయం ముగిసే సమయానికి (సా.5 గంటల వరకు) పురుష ఓటర్లు 58,726 మంది, మహిళా ఓటర్లు 59,252 మంది కలిపి మొత్తం 1,17,982 మంది, ఇతరులు 4 గురు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. దీంతో ఓవరాల్‌గా 64.9 శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు పోటీ చేశారు. పోలింగ్ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రంగా స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈనెల 13న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఫలితాల కోసం పోటీ చేసిన అభ్యర్థులు, పార్టీ నాయకులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.





ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో

# ప్రశాంతంగా పుర పోలింగ్

- పది మునిసిపాలిటీలు ఒకటి మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రశాంతంగా పోలింగ్
- ఎదురు ముదురు సంఘటన లు మినహా ప్రశాంతంగా పోలిం గ్
- భారి పోలీసు బందోబస్తు మధ్య మున్సిపల్ ఎన్నికలు
- ఎప్పటికప్పడు పోలింగ్ సర ళి ని పరిశీలించిన కలెక్టర్లు,ఎస్పీ లు
- ప్రత్యేక వెబ్ కాస్టింగ్ ల ఏర్పాటు


10

# మార్కండేయ ఆలయానికి నిధుల మంజూరు

**బోథ్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** బోథ్ పట్టణంలోని శివభక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ. 34 లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ మంజూరు పత్రాలను మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి గారు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారి చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆలయ అభివృద్ధికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, బోథ్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్,మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్,మాజీ సర్పంచ్ నరింహా దాస్,ఉప సర్పంచ్ పుంద్రు విజయలక్ష్మి రాజా రెడ్డి, వార్డు సభ్యులు బిల్లింగు గిరీష్, కట్కూరి సాయి,దొర భవాని రమేష్,ఆత్మ డైరెక్టర్



రహిమొద్దీన్,నాయకులు మొహమ్మద్,బొజ్జ సాయన్న, బారె నాగేందర్,యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, యండి సద్దాం ,మౌలానా, రామ్ లక్మన్, మరియు పద్మశాలి సంఘం కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# అడవి పందుల దాడి, ఆదివాసీ గిరిజన వృద్ధ మహిళకు తీ వ్ర గాయాలు

**అదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలింపు**

**ఇచ్చోడ, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం సల్యాద గ్రామానికి చెందిన ఓ ఆదివాసి గిరిజన వృద్ధ మహిళపై అడవి పందు లు దాడి చేశాయి. ఇస్రుబాయ్ 78 సంవత్సరాలు తన పంట చేనులో పనికి వెళ్లిన సమయం లో పనిలో నిగ్నమై ఉన్న సమ యంలో అడవి పంది ఒక్క సా రిగా దాడి చేయడంతో తీవ్ర గా యాలయ్యాయి. వృద్ధురాలు రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతోంది ఇది గమనించిన గ్రామస్తులు ఒక్కసారిగా ఆ చేనులోకి పరుగులు తీసి ఆమెను హుటాహుటిన ఇచ్చోడా ఆసుపత్రికి తరలించారు అక్కడి నుండి మెరుగైన వైద్యం చికిత్సల కోసం ఆదిలాబాద్ తరలించారు. వృద్ధా మహిళకు అడవి పందు ల దాడిలో కుడి మోకా లుకి, కడుపుకి తీవ్ర గాయాలయ్యా యి. దీంతో తో కడుపులో పేగు లు బయటకు రావడంతో ఇస్రు బాయ్ అరుపులు వేయడంతో గమనించిన స్థానికులు అడవి పంది నుంచి రక్షించి 108 అం బులెన్స్ కు కాల్ చేసి అంబు





లెన్స్ సిబ్బంది సకాలంలో సం ఘటన స్థలానికి చేరుకొని ఈ ఎంటి అనిల్ ప్రథమ చికిత్స చేసి వారికి రిమ్స్ హాస్పిటల్ కు తరలించామని పైలెట్ వినోద్ తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ఖానాపూర్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ భైంసా నిర్మల్ మున్సిపాలిటీలకు చెందిన 13న నిర్వహించనున్న ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల వారీగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుల్స్, అభ్యర్థుల గ్యాలరీలను పరిశీలించి అధికారులకు



కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు.కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులకు, మీడియా ప్రతినిధులకు టీ, టిఫిన్, భోజనం, త్రాగునీటి వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనుమతి ఉన్న వ్యక్తులను మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హ క్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా తన ఓటు హక్కును విని యోగించుకున్నారు. బుధవా రం స్థానిక సాత్నాల క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వార్డు నం బర్ 38, పోలింగ్ స్టేషన్ నంబర్ 170 వద్ద ఆయన సామాన్య ఓ టరుల్లా వరుసలో నిలబడి ఓ టు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు అ త్యంత శక్తివంతమైనదని పే ర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓట రు తమ ఓటు హక్కును తప్ప నిసరిగా వినియోగించు కోవా లని పిలుపునిచ్చారు. ప్రతి ఓ టరు పోలింగ్ కేంద్రానికి చేరు కుని నిర్భయంగా ఓటు వేయా లని, స్థానిక స్వపరిపాలన లో భాగ స్వాములు కావాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో ఎ న్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ బాక్సులు సీజ్, స్ట్రాం గ్ రూమ్ కు తరలింపు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ లో భద్ర ప రిచి వివిధ రాజకీయ పార్టీల ప్ర తినిధుల సమక్షంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు హను మంత్ నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్ లతో కలిసి జిల్లా క లెక్టర్ రాజర్షి షా సీల్ వేశారు. సీల్ వేసిన ఈ బ్యాలెట్ బాక్స్ లను భారీ పోలీసు బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్ కు తర లించారు. వాటిని ఓట్ల లెక్కిం పు కోసం స్ట్రాంగ్ రూములలో భద్రపరిచారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, మున్సిపల్ కమి షనర్ రాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.



## " ప్రజా జ్యోతి" దినపత్రిక సమాజానికి, ప్రజలకు నిష్పక్షపాతమైన సమాచారాన్ని చేరవేయడంలో అత్యంత ప్రాధాన్యత

**ప్రజాజ్యోతి సేవాభావాన్ని కొనియాడిన సీఎంపిఎఫ్ కమిషనర్**



**మంచిర్యాల, 11, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** " ప్రజాజ్యోతి" దినపత్రిక సమాజానికి, ప్రజలకు నిష్పక్షపాతమైన సమాచారాన్ని చేరవేయడంలో అత్యంత ప్రాధాన్యతతో ముందుంటోందని గోదావరిఖని రీజియన్ సీఎంపిఎఫ్ కమిషనర్ హరిపచౌరీ అభినందించారు. బుధవారం సీఎంపిఎఫ్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఈ ప్రజా జ్యోతి దినపత్రిక- 2026 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరి పచౌరీ మాట్లాడుతూ, ప్రజాసమస్యలు, కార్మికుల హక్కులు, సామాజిక అంశాలపై ప్రజా జ్యోతి నిరంతరం కథనాలు ప్రచురిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తోందని అన్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికులు, విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని అన్నారు. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ ,సమాజ సేవలో ప్రజా జ్యోతి పాత్ర గొప్పదని అన్నారు . ఈ పత్రిక కేవలం వార్తల ప్రచురణకే పరిమితం కాకుండా, ప్రజాహిత కార్యక్రమాల్లోనూ ముందంజలో నిలుస్తోంది. విద్య, ఆరోగ్యం, ఉపాధి, కార్మిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక కథనాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకొస్తోంది. అలాగే ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో వేదికగా నిలుస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో తనదైన పాత్ర పోషిస్తోందన్నారు .ఈ కార్యక్రమంలో సీఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కె. గోవర్ధన్, ప్రజా జ్యోతి మంచిర్యాల ఆర్సీ ఇన్చార్జి రాళ్లబండి రాజన్న, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు టి. కమలాకర్ రావు, ఎల్. సత్యనారాయణ, కృష్ణారెడ్డి , అలాగే సీఎంపిఎఫ్ కార్యాలయ సిబ్బంది రమేష్ కుమార్, మనోహర్, శ్యాము, చక్రవర్తి, అనిత ,వరప్రసాద్, చక్రవర్తి , కుమార్ హాజరయ్యారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 11, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా మున్సిపాలిటీలలో కొనసాగుతున్న ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల మండల పరిషత్ ధమికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని రామకృష్ణాపూర్ ప్రాంతంలో గల అల్ఫోన్జా ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టడం జరిగిందని, ఈ క్రమంలో అర్హులైన ఓటర్లు నిర్ణీత సమయంలోగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా బూత్ స్థాయి ఏజెంట్లు కృషి చేయాలని సూచించారు. సాయంత్రం 5 గంటల లోపు పోలింగ్ కేంద్రం గేటు మూసివేసి, లోపల ఉన్నవారికి ఓటు హక్కు నియోగించుకు నేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 డివిజన్లకు గాను 265 పోలింగ్ కేంద్రాలు, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులకు గాను 68 పోలింగ్ కేంద్రాలు, చెన్నూర్ మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను 36 పోలింగ్ కేంద్రాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు 45 పోలింగ్ కేంద్రాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జోనల్, నోడల్ అధికారులు, పి.ఓ.లు, ఎ.పి.ఓ.లు, ఓ.పి.ఓ.లు, వీడియో, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెల్, ఇతర ఎన్నికల సంబంధిత సిబ్బందిని నియమించి, అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించకుండా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు అవసరమైన త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఆశ్రమ పాఠశాల లో వైద్య సేవలు:

**బెజ్జూర్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):** మండలంలోని సోమిని గ్రామంలో ఉన్నా ఆశ్రమ పాఠశాల లో విద్యార్థులకు హేల్త్ చేకప్ నిర్వహించారు. పరిశుభ్రత పట్ల అవగాహన తేలిపారు. ఈకార్యక్రమంలో. వైద్య అధికారులు పాల్గొన్నారు. ప్రదానోపాద్యయులు బిక్షమయ్య పాఠశాల సిబ్బంది. పాల్గోన్నారు

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది

**ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ , బి. జనక్ ప్రసాద్**

**మంచిర్యాల, 11, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఐఎన్టీయూసీ యూనియన్ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ సరళి, వివిధ బూత్‌ల నిర్వహణను స్వయంగా పర్యవేక్షించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికులు, కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీపై పూర్తి నమ్మకంతో చేతి గుర్తుకు అధికంగా ఓటింగ్ చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో శ్రీరాంపూర్ ఏరియా సహా మంచిర్యాల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సింగరేణి కార్మికులు, కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజలు అధికంగా నివసిస్తున్న అన్ని కీలక బూత్‌లను బి. జనక్ ప్రసాద్ ప్రత్యేకంగా సందర్శించి, కార్మికులు, ప్రజలతో సమన్వయం కల్పించారు. బూత్ ఇన్‌చార్జ్‌లుగా నియమితులైన ఐఎన్టీయూసీ నాయకులకు ప్రత్యేక సూచనలు అందజేస్తూ, పోలింగ్ సరళిని సమీక్షించారు. ఉదయం నుండి కొనసాగుతున్న ఓటింగ్ పరిస్థితిని బూత్ ఇన్‌చార్జ్‌లతో చర్చించి విశ్లేషించినట్లు తెలిపారు. పోలింగ్ చివరి సమయం వరకు ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఐఎన్టీయూసీ శ్రేణులు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు మాట్లాడుతూ, ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి. సంజీవరెడ్డి, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, శ్రీమతి కొక్కిరాల సురేఖ ల ఆదేశాల మేరకు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఐఎన్టీయూసీ శ్రేణులు సమన్వయంతో, క్రమబద్ధంగా పనిచేస్తున్నాయని అన్నారు. అధిక మెజారిటీ సాధించే దిశగా బి. జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యాచరణను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావుతో పాటు ఐఎన్టీయూసీ కేంద్ర, బ్రాంచ్, పిట్ కమిటీ నాయకులు మరియు ఐఎన్టీయూసీ శ్రేణులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి జాతరను ఘనంగా నిర్వహిద్దాం

**భక్తుల సమిష్టి సహకారంతో విజయవంతం చేయాలి**

**ఆలయ కమిటీ చైర్మన్ గాదే ప్రవీణ్ కుమార్**



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 14వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న శివకేశవ ఆలయ జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా, శ్రద్ధా భక్తులతో నిర్వహించాలని ఆలయ కమిటీ చైర్మన్ గాదే ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతర పోస్టర్లను ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చుర్కకార్ సతీష్, ఉప సర్పంచ్ ముండే దీపక్, బంబార సర్పంచ్ కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు గాదే అవినాష్, గాదే శివ్ కుమార్, లక్ష్మీనారాయణ, ప్రశాంత్, విశాల్, రాకేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. జాతర విజయవంతం కోసం ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని సంకల్పం వ్యక్తం చేశారు. శివభక్తి సౌరభం వెదజల్లే మూడు రోజుల వేడుక మహాశివరాత్రి హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినం. ఈ సందర్భంగా శివకేశవ ఆలయంలో జరిగే జాతర ప్రాంతీయ భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగించనుంది. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ జాతర ఈసారి మరింత విశేషంగా ఉండాలని కమిటీ నిర్ణయించింది. మొదటి రోజు ఫిబ్రవరి 14 ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య గంగాజలంతో మహా అభిషేకం గంగాజాభిషేకం నిర్వహించనున్నారు. రుద్రాభిషేకం, లఘు రుద్రం, బిల్వార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని,భక్తులు క్యూలైన్లలో దర్శనం చేసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రెండో రోజు ఫిబ్రవరి 15 రథోత్సవం ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. పూలతో అలంకరించిన రథంపై స్వామివారిని ఊరేగింపుగా తీసుకువెళ్తారు. ప్రధాన వీధుల్లో రథయాత్ర సాగుతుండగా భక్తులు హారతులు ఇస్తూ, భజనలు చేస్తూ పాల్గొంటారు. డప్పు, తాళాలు, భక్తిగీతాలతో గ్రామమంతా భక్తి పరవశంలో మునిగిపోతుంది. మూడో రోజు ఫిబ్రవరి 16 శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడుతుందని తెలిపారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగే ఈ కళ్యాణం భక్తులకు అపారమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి వేలాది మంది భక్తులకు ప్రసాద వితరణ చేయనున్నారు. ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతిరోజూ సాయంత్రం గంగ హారతి భజన మండళ్లతో హరినామ సంకీర్తనలు శివతాండవ స్తోత్ర పారాయణం యువతచే సాంస్కృతిక కార్యక్రమాలు మహిళలతో దీపారాధన కార్యక్రమం గంగ హారతి సమయంలో దీపాల వెలుగుల్లో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపోతుంది. భక్తులు శివనామ స్మరణతో పరవశించనున్నారు.

# సజావుగా సాగిన మున్సిపల్ ఎన్నికలు.




**లక్షెట్టిపేట,ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 76.80 శాతం పోలింగ్ నమోదైనట్లు మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సాగిన ఓటింగ్లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. లక్షెట్టిపేటలో మొత్తం 15 వార్డులు ఉండగా, వార్డుకు రెండు చొప్పున మొత్తం 30 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ లో మొత్తం 18331 మంది ఓటర్లుండగా, వీరిలో 6727 మంది పురుషులు, 7351 మంది స్త్రీలు ఓటు వేశారు. మొత్తం 14078 ఓట్లు పోలైనట్లు అధికారులు వెల్లడించారు. ఐదవ వార్డ్ లోని స్థానిక శిశు మందిర్ పోలింగ్ కేంద్రంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ ఎలక్షన్ ఏజెంట్ గా ఉండి పలుమార్లు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి వస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాగా, పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా మారి తమకు అన్యాయం చేస్తున్నారని మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. అదే విధంగా 14వ వార్డుకు సంబంధించి స్థానిక మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద కొందరు ప్రెస్ పేరుతో పదేపదే లోపలికి వెళ్తున్నారని ఫిర్యాదు రావడంతో ఎస్సై గోపతి సురేష్ వెంటనే స్పందించి అక్కడ గుమ్మిగూడిన వారిని చెదరగొట్టారు. అంతే కాకుండా సుమారు గంట వరకు ఇతరులను లోపలికి అనుమతించలేదు. 12వ వార్డు పోలింగ్ కేంద్రం వద్ద బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి. అధికార పార్టీ నాయకులు విపక్షాలను ఓటింగ్ కేంద్రాల వద్ద లేకుండా నిరోధించారనే ఆరోపణలతో పోలీసులు రంగ ప్రవేశం చేసి గొడవను సద్దుమనిగేలా చేశారు. ఐదవ వార్డులోని శిశు మందిర్ పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును డీసీపీ పర్యవేక్షించారు. జూనియర్ కళాశాలలోని 10, 15 పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల పర్యవేక్షకులు గంగాధర్ పరిశీలించారు. చిన్న చిన్న సంఘటనలు మినహా మున్సిపల్ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కాగా, పోలింగ్ విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి భోజన ఏర్పాట్లను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేశారనే విమర్శలు వెల్లువెత్తాయి. కాగా, మున్సిపాలిటీలో ఈసారి పోలింగ్ సరళి తలలు పండిన నాయకులకు కూడా అందలేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఓటర్లకు డబ్బులు, మద్యం పంపిణీ జరిగినప్పటికీ నాయకుల సేవ గుణం, నిజాయితీలకే ప్రజలు పట్టం కడుతున్నారనే ప్రచారం జరుగుతోంది.



# ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల, 11, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ధీమా వ్యక్తం చేశారు . మంచిర్యాల పట్టణం 52 డివిజన్ హైటెక్ సిటీ క్లబ్ లో తల్లి రాజ్యలక్ష్మి తో కలిసి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు

# డి.పి.ఎల్,డబ్బా ప్రీమియర్ లీగ్ లోగోను ఆవిష్కరించిన.....

**డబ్బా సర్పంచ్ సంతోష్ డోంగ్రి......**

**చింతలమానేపల్లి:ఫిబ్రవరి 11.(ప్రజాజ్యోతి)ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామంలో వచ్చే నెలలో నిర్వహించబోయే డి.పి.ఎల్ డబ్బా ప్రీమియర్ లీగ్ లోగోను డబ్బా గ్రామ సర్పంచ్ సంతోష్ డోంగ్రి లోగోను డి.పి.ఎల్ యాజమాన్యులతో కలిసి ఆవిష్కరించారు. తదనంతరం అధికారికంగా రిజిస్ట్రేషన్ చేసుకోగలరనీ క్రీడాకారులకు సూచించారు పది రోజుల పాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందనీ డబ్బా, ఆడెపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న క్రీడాకారులు, డబ్బా, ఆడెపల్లి గ్రామపంచాయతీల పరిధిలో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, అధికారులు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోగలరనీ సూచించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎల్ ఫ్రాంచైజీల యాజమన్యులు బుర్ర మహేందర్ గౌడ్,కుమురం అరుణ్ కుమార్,అతికం రాజేశ్వర్ గౌడ్, జై భీం బ్లూ టైగర్స్ తరుపున సుబ్బారావు టైటాన్స్ జట్టు తరుపున అంగోళ్ళ చిలుకయ్య,తదితరులు పాల్గొన్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# యోగ జీవితం... సేవే లక్ష్యం

**హరిద్వార్ నుంచి కాగజ్‌నగర్ వరకు -- 15 ఏళ్ల నిరంతర యోగ సేవా గాథ ప్రవేశిక**

**యోగ గురూజీ: డొడ్డాజీ**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):** ఈ రోజుల్లో యోగ ప్రపంచవ్యాప్తంగా ఒక ట్రెండ్‌గా మారింది. అంతర్జాతీయ యోగ దినోత్సవం పేరుతో పెద్ద వేదికలు, భారీ కార్యక్రమాలు కనిపిస్తున్నాయి. కానీ ఈ వెలుగుల వెనుక, ప్రచారం లేని పల్లెల్లో, జైళ్ల గోడల మధ్య, స్కూల్ మైదానాల్లో, ఉదయం చీకట్లోనే యోగ మాట వినిపించిన అనేక నిశ్శబ్ద సేవా ప్రయాణాలు ఉన్నాయి. అలాంటి ఒక అంకితభావంతో నిండిన యోగ సేవా ప్రయాణమే ఈ కథనం. యోగాన్ని ఉద్యోగంగా కాదు,యోగాన్ని బాధ్యతగా కాదు,యోగాన్ని జీవన మార్గంగా ఎంచుకున్న ఒక సాధకుడి 15 ఏళ్ల ప్రయాణానికి ఇది అద్దం పడుతుంది. హరిద్వార్ ఆధ్యాత్మికతలో పుట్టిన సంకల్పం 2010 సంవత్సరం. ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్. గంగా నది తీరాన ఉన్న పవిత్ర భూమి. ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిన ఆ ప్రాంతంలోనే దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పతంజలి యోగ పీఠం, బాబా రాందేవ్ ఆశ్రమం ఉంది. ఆ ఆశ్రమంలో అడుగుపెట్టడం అంటే సాధారణ విషయం కాదు. కఠినమైన నియమాలు, నియంత్రిత జీవనశైలి, తెల్లవారుజామున మొదలయ్యే సాధన, శరీరాన్నిమనసును పరీక్షించే శిక్షణ... అక్కడే యోగం అంటే కేవలం ఆసనాల సమాహారం కాదని, అది సంపూర్ణ జీవన విధానమని గ్రహించారు. ప్రాణాయామం, ఆసనాలు, ధ్యానం, యమనియమాలు, ఆయుర్వేద జీవనశైలి... అన్నీ శాస్త్రీయంగా, ఆచరణాత్మకంగా నేర్పించారు.ట్రైనింగ్ రోజులు సులువు కావు.శరీరం అలసిపోయినా, మనసు వెనక్కి తగ్గినా, సంకల్పం మాత్రం ముందుకు నడిపింది. చివరికి ట్రైనింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసి, సర్టిఫికేషన్ పొందారు. అదే సమయంలో ఈ యోగ నా వరకు పరిమితం కాకూడదు అనే ఆలోచన బలంగా పుట్టింది. యోగ ప్రచారక్‌గా తొలి గుర్తింపు పతంజలి శిక్షణ పూర్తయిన అనంతరం, అప్పటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు యోగ ప్రచారక్‌గా ఎంపిక కావడం ఒక మైలురాయి. ఇది ఒక ఉద్యోగ నియామకం కాదు... ఒక సేవా బాధ్యత.అడవులు, గిరిజన ప్రాంతాలు, వెనుకబడిన గ్రామాలు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో యోగాకి ఎంత అవసరమో అర్థం చేసుకున్నారు. వైద్య సదుపాయాలు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో, యోగనే ప్రజలకు ఆరోగ్య రక్షణ కవచంగా మారుతుందనే నమ్మకంతో ప్రయాణం మొదలైంది.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా యోగానికి తొలి అడుగులు ప్రయాణం మొదలైనది కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచే. మండల కేంద్రాలు, గ్రామాలు



తిరుగుతూ యోగ శిబిరాలు నిర్వహించారు. ప్రారంభంలో ప్రజల్లో అనుమానం.యోగం అంటే ఏమిటి? ఇది మనకు ఉపయోగమా?రోజువారీ పనుల్లో ఇది సాధ్యమా? అనే ప్రశ్నలు. కానీ ఓపికగా, ప్రేమతో, ఆచరణతో సమాధానం చెప్పారు. రోజుకు అరగంట యోగం చేస్తే వచ్చే మార్పులను ప్రత్యక్షంగా చూపించారు.

**సరండి యోగ ప్లాట్‌ఫామ్ ఒక ఉద్యమం**

సరండి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన యోగ ప్లాట్‌ఫామ్ ఒక చారిత్రక అడుగు. గ్రామీణ ప్రాంతంలో ప్రత్యేకంగా యోగ సాధన కోసం వేదిక ఏర్పాటు చేయడం అప్పట్లో అరుదైన విషయం. ఉదయం సూర్యోదయానికి ముందే అక్కడ చేరి యోగ సాధన చేయడం ఒక దినచర్యగా మారింది. వయసు తేడా లేకుండా యువకులు, వృద్ధులు, మహిళలు అందరూ యోగంలో భాగమయ్యారు. విద్యాసంస్థల్లో యోగం భవిష్యత్తు తరాలకు బలమైన పునాది యోగ సేవ జిల్లా కేంద్రానికి విస్తరించింది. పలు పాఠశాలలు, కళాశాలల్లో యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. పరీక్షల ఒత్తిడి, మానసిక ఆందోళనలు, మొబైల్ అలవాట్లు పెరుగుతున్న కాలంలో, యోగం విద్యార్థులకు ఒక మానసిక స్థిరత్వాన్ని ఇచ్చింది. చాలా మంది ఉపాధ్యాయులు యోగ వల్ల పిల్లల్లో ఏకాగ్రత పెరిగిందని, ప్రవర్తనలో మార్పు కనిపించిందని వెల్లడించారు. విద్యార్థుల జీవితాల్లో యోగ ఒక స్నేహితుడిగా మారింది.ఆదిలాబాద్ ఆఫీసర్స్ క్లబ్ యోగ పాలనా వ్యవస్థలోకి యోగ గ్రామాలకే పరిమితం కాలేదు. ఆదిలాబాద్ ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించిన యోగ శిబిరాలు, అధికారులు, ఉద్యోగుల జీవితాల్లో యోగ ప్రాముఖ్యతను చాటాయి. పనిభారం, ఒత్తిడి, ఆరోగ్య సమస్యల మధ్య యోగ ఎంత అవసరమో అక్కడి అనుభవాలు చూపించాయి. అధికారులే యోగాన్ని తమ రోజువారీ జీవితంలో భాగం చేసుకున్నారు.

# భారత్ బంద్‌కు కాంగ్రెస్ పూర్తి మద్దతు: సుగుణక్క



**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి:** కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల మద్దతుతో నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె (భారత్ బంద్)కు కాంగ్రెస్ పార్టీ పూర్తి ఐక్యతా మద్దతు తెలుపుతున్నట్లు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ప్రకటించారు. బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక సంస్కరణలు, కొత్త లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను బలహీనపరుస్తున్నాయని ఆమె విమర్శించారు. ఉద్యోగ భద్రతను తగ్గించి, యజమానులకు అధిక స్వేచ్ఛ కల్పించడం ద్వారా కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. రైతు సంఘాలు కూడా ఈ బంద్‌కు మద్దతు తెలపడం ప్రస్తుత పరిస్థితుల తీవ్రతకు నిదర్శనమని ఆమె అన్నారు. కార్మికులు, రైతుల న్యాయం మరియు గౌరవం కోసం జరుగుతున్న ఈ ప్రజాస్వామ్య పోరాటంలో కుమురం భీం జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సంఘీభావంగా నిలవాలని సుగుణక్క పిలుపునిచ్చారు. మండల కేంద్రాల్లో మండల అధ్యక్షులు బంద్‌ను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# ఘనంగా ఎల్లమ్మ బోనాలు



**జన్నారం,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి):** గత ఐదు రోజులుగా జన్నారం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ బోనాలు నేటితో ముగిశాయి. మంగళవారం రాత్రి మహిళలు ఇంటికొక బోనం చొప్పున బోనాలను తీసుకొని వెళ్లి ఎల్లమ్మకు సమర్పించారు. బుధవారం ఆయన వద్ద బైండ్ల కులస్తుల చేత పట్నాలు వేసి మేకపిల్లను గావు పట్టారు. ఐదు రోజులు జరుగుతున్న బోనాల పండుగకు గౌడ కులస్తులే కాకుండా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. బుధవారం ఆలయ సమీపంలోని తాటి చెట్టును 13 మంది గీతా కార్మికులకు ఎక్కి చెట్టు నుండి ఒకరి నుంచి ఒకరు కల్లు కుండ ను తీసి అమ్మవారికి సమర్పించారు.

# పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి:

**ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు**

**మంచిర్యాల, 11, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు భాగ్యాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 52వ డివిజన్‌లో ఉన్న హైటెక్ సిటీ క్లబ్ పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే ఓటు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం కావాలంటే ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజాస్వామ్య బలోపేతానికి అందరం కలిసి ముందుకు సాగాలని ఎమ్మెల్యే కోరారు.



# నేటి దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలి



**మంచిర్యాల, 11, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, నేడు జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులంతా ఐక్యంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి అన్ని కార్మిక సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణి జేఏసీ ఆధ్వర్యంలో ఆర్కే--5, ఎస్ఆర్‌పీ--ఓసీ గనుల వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్స్‌లో మాట్లాడుతూ, కార్మికుల హక్కులను కాలరాసే విధంగా 44 కార్మిక చట్టాలలోని 29 చట్టాలను రద్దు చేసి వాటిని నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం ద్వారా కార్మికులను కట్టుబానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని తీవ్రంగా విమర్శించారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలంగా రూపొందించిన ఈ లేబర్ కోడ్ల అమలుతో కార్మికులు దశాబ్దాలుగా పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. లేబర్ కోడ్లు అమలులోకి వస్తే 8 గంటల పని దినానికి బదులు 12 గంటల పని దినం విధించే అవకాశం ఉందని, గ్రాట్యుటీ, బోనస్, పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్ వంటి కీలక చట్టపరమైన హక్కులు రద్దయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కును కూడా ప్రభుత్వం హరిస్తోందని ఆరోపించారు.

# పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు

మంత్రి వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల, 11, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ప్రజాపాలన ప్రభుత్వంలో ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారని కార్మిక అండ్ మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా హైటెక్ సిటీలోని 227వ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు తమ నివాసం నుంచి నడుచుకుంటూ వెళ్లి ఓటు వేయడం స్థానికుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఓటు అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టి, ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తోందన్నారు. ప్రజాపాలనలో సామాన్య ప్రజల అవసరాలే ప్రభుత్వ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత పాలనలో ఎక్కడా పోలీసు ఒత్తిడి లేదని పేర్కొన్న మంత్రి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసులను ఉపయోగించి ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆరోపి ంచారు. అప్పట్లో ప్రజాస్వామ్యాన్ని హరించి, ఎన్నికలు నిర్వహించకుండా బెదిరింపులకు పాల్పడి ఏకగ్రీవాలు చేయించిన ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. అయితే ప్రజాపాలన ప్రభుత్వంలో ఎలాంటి బెదిరింపులు లేకుండా, పూర్తిస్థాయిలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించబడుతున్నాయని మంత్రి తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాభిమానం కాంగ్రెస్ పార్టీ వైపే ఉందని పేర్కొన్న మంత్రి, 85 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. చివరగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క సమక్షంలో 300 మంది కాంగ్రెస్‌లో చేరిక



**ఆసిఫాబాద్,టౌన్ పిబ్రవరి 11 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలంలోని మోవాడ్ గ్రామపంచాయతీ పరిధి చెల్కగుడా గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామ సమస్యల సభ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలకు వేదికైంది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇండిపెండెంట్‌గా గెలుపొందిన మోవాడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్కాట సుష్మ, ఉపసర్పంచ్ ఆత్రం నీలాబాయితో పాటు సుమారు 300 మందికి పైగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సుగుణక్క కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచే పార్టీ అని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమం, ఆదివాసీ గూడాల పురోగతే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అనేక గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. ముఖ్యంగా ఆదివాసీ గూడాల్లో మౌలిక సదుపాయాల కొరత, తాగునీటి సమస్యలు, రోడ్ల లేమి, యువతకు ఉపాధి అవకాశాల కొరత తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపడితేనే గ్రామ సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని, స్థానిక నాయకత్వంతో కలిసి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మోవాడ్‌లో జరిగిన భారీ చేరికలు ప్రజల్లో మార్పుకు సంకేతమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆత్రం నగరావు, కోర్కాట ప్రకాష్, మాడవి లక్ష్మణ్, సిడం పోత, కోర్కెట లింగు, టేకం జైతు, ఆత్రం ఆనందరావు, ఆత్రం అంబరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా:ఎస్పీ



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిస్థాయిలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. బుధవారం ఉదయం నుంచే కాగజ్‌నగర్ పట్టణంలోని అన్ని మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నితికా పంత్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లను ఎఎస్పీ చిత్తరంజన్ పర్యవేక్షించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని, పటిష్ఠమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి, విజయవంతంగా ఎన్నికలు ముగించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. మొత్తం ఎన్నికల నిర్వహణలో భాగంగా సుమారు 800 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించారని పేర్కొన్నారు. అదేవిధంగా 9 స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు, 10 రూట్ మొబైల్ వాహనాలు నిరంతరం పోలింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తూ పరిస్థితిని పర్యవేక్షించాయని తెలిపారు.



# ఖిరిడి గ్రామంలో బోరింగ్ మరమ్మతులు

ఉప సర్పంచ్ కొట్రేంగే సాగర్ చొరవ

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 11 ప్రజా జ్యోతి:** ఖిరిడి (గ్రామం): గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా సక్రమంగా అందించేందుకు ఖిరిడి గ్రామంలో బోరింగ్ మరమ్మతులను ఉప సర్పంచ్ కొట్రేంగే సాగర్ చేపట్టారు. ఆయన ఆధ్వర్యంలో బోరింగ్‌కు సంబంధించిన మరమ్మతు పనులు నిర్వహించబడ్డాయి. గత కొంతకాలంగా బోరింగ్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా గ్రామ ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. విషయం తెలుసుకున్న ఉప సర్పంచ్ వెంటనే స్పందించి మరమ్మతు పనులు ప్రారంభించారు. బోరింగ్ మోటారు మరియు పైపులైన్‌లో ఉన్న లోపాలను సరిచేసి మళ్లీ సక్రమంగా పనిచేసేలా చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కొట్రేంగే సాగర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడటం తమ బాధ్యత అని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన చర్యలు నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. సమస్యను తక్షణమే పరిష్కరించిన ఉప సర్పంచ్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా

డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం మరియు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడంలో కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లు, ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో, సమన్వయంతో పని చేసి ప్రజల్లో పార్టీ విధానాలను విస్తృతంగా చాటిచెప్పారని పేర్కొన్నారు. ప్రచారం నుంచి పోలింగ్ దశ వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించారని కొనియాడారు. ప్రత్యేకంగా నియమితులైన అభ్యర్థుల్లు, ఇన్‌చార్జీలు, మండల స్థాయి నాయకులు బూత్ స్థాయి వరకు పర్యవేక్షణ నిర్వహించి ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించారని తెలిపారు. పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆమె అభినందనలు తెలియజేశారు. ప్రజాస్వామ్య పండుగైన ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించిన ఓటర్లకు, ఎన్నికల అధికారులకు, పోలీసు సిబ్బందికి కూడా సుగుణక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహం, ఐక్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు అనిల్ గౌడు, కిషన్ గౌడ్, సోమ శేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పస్తం పోసం, గుండా శ్యాం, సేవాదళ్ విలాష్, సుజిత్ ఖాన్, అడపా పుస్సన్న, గుండా రవీందర్, అబ్దుల్లా, షేక్ మహ్మద్, సుజయ్, విశ్వనాథ్ తదితరులు, యువ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గూడెం గ్రామం--అంబేద్కర్ & బుద్ధ విగ్రహాల స్థలం వివాదం



చింతలమానేపల్లి:ఫిబ్రవరి 11.(ప్రజాజ్యోతి): 2015 జూలై 15న గూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ కస్తూరి అశోక్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తుల సమక్షంలో ఒక ముఖ్య తీర్మానం ఆమోదించబడింది. ఆ తీర్మానం ప్రకారం, గ్రామంలోని అంబేద్కర్/బౌద్ధ బాంధవుల కోరిక మేరకు 10 గుంటల భూమిని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం, తథాగత బుద్ధ విగ్రహం మరియు బౌద్ధ ధమ్మ కార్యకలాపాల కోసం శాశ్వతంగా కేటాయించారు. ఈ తీర్మానం పంచాయతీరాజ్ చట్టాల ప్రకారం పూర్తిగా చట్టబద్ధమైన ప్రజా రికార్డు.ఇప్పుడు, విద్యుత్ సబ్ స్టేషన్ కోసం భూములు పరిశీలించే సమయంలో కొంతమంది స్థానిక నాయకులు ఈ విగ్రహాల కోసం కేటాయించిన భూమినే ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొంతమందికి బలవంతపు సంతకాలు తీసుకుని తప్పుడు తీర్మానాలు తయారు చేసి తహసీల్దార్‌కు పంపినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. దీన్ని కారణంగా గ్రామంలో అసంతృప్తి, అనుమానం, భయం పెరుగుతున్నాయి.

చట్టపరంగా పరిశీలిస్తే : గ్రామసభ తీర్మానం గ్రామంలో అత్యున్నత అధికారిక నిర్ణయం. ఒకసారి ధార్మిక/సామాజిక ప్రయోజనాల కోసం భూమి కేటాయిస్తే తదుపరి సర్పంచ్ లేదా ఇతర నాయకులు దానిని మార్చలేరు. దాన్ని మార్చాలంటే మళ్లీ గ్రామసభ, మళ్లీ అధికారిక తీర్మానం, ప్రభావిత వర్గాల స్పష్టమైన సమ్మతి తప్పనిసరిగా అవసరం. ఇవి లేకుండా తీసుకునే ఏ నిర్ణయమూ చట్టపరంగా చెల్లదు.

రాజ్యాంగ పరంగా చూస్తే : ఈ స్థలం కేవలం భూమి కాదు; అది బౌద్ధ--అంబేద్కర్ వర్గాల ఆత్మగౌరవానికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, సామాజిక గుర్తింపుకు సంబంధించినది. ఆర్టికల్ 25 (మత స్వేచ్ఛ), ఆర్టికల్ 21 (గౌరవంతో జీవించే హక్కు), ఎస్సీ/ఎస్టీ రక్షణ చట్టాల భావన---ఖశ్రీశ్రీ ప్రవంవ ంబజూజూశీశ్రీ ప్రవ తీఅస్త్రప్తం శీట్ ప్రవంవ ఎశీఎ-ఎబఅఈఅవం. ఇలాంటి భూమిని బలవంతంగా మార్చడం రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధం. బలవంతపు సంతకాలు తీసుకోవడం ఖాజ ప్రకారం క్రిమినల్ ఇంటిమిడేషన్, ఫోర్స్డ్ కాన్సెంట్, మిస్ రిప్రజెంటేషన్ నేరాలలోకి వస్తుంది. అభివృద్ధి పేరుతో ఒక వర్గాన్ని అణగదొక్కడం చట్టపరంగా, నైతికంగా తప్పు.

# బెల్లంపల్లిలో ప్రశాంతంగా కొనసాగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 11( ప్రజాజ్యోతి): బెల్లంపల్లి మున్సిపాలిటీలో నిర్వహించిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. అర్హత గల ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సాయంత్రం 5 గంటల లోపు పోలింగ్ కేంద్రం గేటు మూసివేసి, లోపల ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులకు గాను మొత్తం 68 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్



కేంద్రంలో 800 మందికి మించకుండా ఓటర్లను కేటాయించి, త్రాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టామని, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 భారత్ బంద్‌కు కాంగ్రెస్ పూర్తి మద్దతు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి): ఆసిఫాబాద్: ఫిబ్రవరి 12న 10 కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల మద్దతుతో నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె (భారత్ బంద్)కు పూర్తి ఐక్యతా మద్దతు తెలుపుతున్నట్లు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు.బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక సంస్కరణలు, కొత్త లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను బలహీన పరచాయని ఆమె విమర్శించారు. ఉద్యోగ భద్రతను తగ్గించి, యజమానులకు అధిక స్వేచ్ఛ కల్పించడం ద్వారా కార్మికుల జీవనోపాధిపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. రైతు సంఘాలు కూడా ఈ బంద్‌కు మద్దతు తెలపడం పరిస్థితుల తీవ్రతకు నిదర్శనమని తెలిపారు.లికార్మికులు, రైతుల న్యాయం మరియు గౌరవం కోసం జరుగుతున్న ఈ ప్రజాస్వామ్య పోరాటంలో కుమురం భీం జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సంఘీభావంగా నిలవాలని, మండల కేంద్రాల్లో మండల అధ్యక్షులు ఇబ్బందును విజయవంతం చేయాలని సుగుణక్క పిలుపునిచ్చారు.





# ఐపీఎస్ కావాలన్న చిన్నారి లక్ష్యానికి ఎస్పీ నితిక పంత్ ప్రోత్సాహం

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలోని అరుణోదయ పాఠశాల మున్సిపల్ పోలింగ్ కేంద్రం వద్ద ఓ అందమైన సంఘటన అందరి దృష్టిని ఆకర్షించింది. ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన ఓటర్‌తో పాటు వచ్చిన ఆయన కూతురితో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ సరదాగా ముచ్చటించారు.పోలింగ్ కేంద్రం పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ అక్కడికి వచ్చిన చిన్నారిని గమనించి, ఆమెతో ప్రేమగా మాట్లాడారు.. చదువు ఎలా సాగుతోంది? భవిష్యత్తులో ఏమవ్వాలని అనుకుంటున్నావు? అని ఆరా తీశారు. అందుకు ఆ చిన్నారి ఎంతో ధైర్యంగా "నేను ఐపీఎస్ అవ్వాలి" అని సమాధానం ఇచ్చింది. చిన్నారి నిశ్చయదార్ఢ్యన్ని విన్న ఎస్పీ నితిక పంత్ ఆమెను హృదయపూర్వకంగా అభినందించారు. లక్ష్యం స్పష్టంగా ఉండాలి. కష్టపడి చదివితే ఖచ్చితంగా సాధించగలవు అంటూ ప్రోత్సాహకరమైన మాటలు చెప్పారు. అలాగే క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన వంటి లక్షణాలు ఉన్నవారే ఉన్నత స్థానాలను చేరుకుంటారని ఆకాంక్షించారు. చివరగా ఆల్ ది బెస్ట్ అంటూ ఆశీస్సులు అందించారు.ఈ సందర్భం అక్కడ ఉన్న సిబ్బంది, ఓటర్లను ఆకట్టుకుంది. ఒక చిన్నారి కలను ప్రోత్సహిస్తూ ఎస్పీ చూపిన ఆప్యాయత అందరినీ మెప్పించింది. చిన్నారిలో కనిపించిన ఆత్మవిశ్వాసం, ఎస్పీ సానుకూల స్పందన ప్రజల్లో మంచి సందేశాన్ని ఇచ్చింది.ప్రజాస్వామ్య వాతావరణంలో జరిగిన ఈ చిన్న సంఘటన సమాజానికి పెద్ద స్ఫూర్తినిచ్చింది.బాలికలు కూడా ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని ముందుకు సాగాలనే భావనను బలపరిచింది. పోలీసు విభాగం పట్ల చిన్నారిలో ఉన్న ఆకాంక్ష, ఎస్పీ ప్రోత్సాహంతో మరింత బలపడింది.ఈ దృశ్యం కలలకి రెక్కలు ఇవ్వడం పెద్దల బాధ్యత అనే భావాన్ని మరోసారి గుర్తు చేసింది అనడంలో అతిశయోక్తి కాదు.

# లండన్ నుంచి వచ్చి తండ్రికి మద్దతుగా ఓటు వేసిన కూతురు



ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి: ప్రజాస్వామ్య హక్కుపై అవగాహనతో పాటు కుటుంబ బాధ్యతను నిర్వర్తించేందుకు లండన్ నుంచి స్వదేశానికి చేరుకున్న యువతి ఆసిఫాబాద్‌లో చర్చనీయాంశమైంది. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిలువేరు వెంకన్నకు మద్దతుగా ఆయన కూతురు చిలువేరు శ్రేయ విదేశం నుంచి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకుంది. లండన్‌లో నివసిస్తున్న శ్రేయ, ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేకంగా భారత్‌కు చేరుకుని ఆసిఫాబాద్ పట్టణంలోని జెడ్పీ ఎస్ఎస్ ఉర్దూ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటును నమోదు చేసుకుంది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, శ్రేయ ఓటు వేయడానికి నెల రోజుల ముందుగానే విమాన టికెట్ బుక్ చేసుకుందని తెలిపారు. తండ్రి ఎన్నికల బరిలో ఉన్న నేపథ్యంలో, ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవడం తన బాధ్యతగా భావించి స్వదేశానికి రావడం గమనార్హమని స్థానికులు పేర్కొన్నారు.

# కొత్తగా వచ్చారా!సమాధానాలు చెప్పడంలో నే కాలయాపన చేస్తారా మేడమ్

**వాంకిడి మండల కేంద్రంలో పరిపాలనా గందరగోళం**

**ఒకరి ఇంటి నిధులు మరొకరి ఖాతాలో**

**భూ బాధితుడి ఫిర్యాదు పెండింగ్ స్పందన కోసం ఎదురుచూపులు**



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**కొత్తగా వచ్చారా!సమాధానాలు చెప్పడంలో నే కాలయాపన చేస్తారా మేడమ్ అంటూ బాధితుల్లో ఈయొక్క ప్రశ్న మేధాలాడు తుందనేది గమనార్హం. మేడమ్ వివరాలు మరో ప్రత్యేక శీర్షికలో.. వాంకిడి మండల కేంద్రంలో అధికారుల పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.ఆ కార్యాలయం స్పందనలో లోపం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆ కార్యాలయం ఏది అనేది మరో ప్రత్యేక శీర్షిక కథనంతో త్వరలో... ప్రజల సమస్యలు, పథకాల అమలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాల్లో స్పష్టత లేకపోవడం ఇప్పుడు మండలంలో చర్చనీయాంశమైంది. ప్రభుత్వ పథకాలపై ఆధారపడే పేద కుటుంబాలకు పరిపాలనా తప్పిదాలు తీవ్ర ఇబ్బందులకు దారితీస్తున్నాయి. భూ బాధితుడి ఫిర్యాదు సమాధానం కోసం నిరీక్షణ దుర్గం తిరుపతి అనే భూ బాధితుడు తన భూమికి సంబంధించిన సమస్యపై పలుమార్లు కార్యాలయాన్ని ఆశ్రయించినప్పటికీ పరిష్కారం కనిపించలేదని వాపోతున్నారు. తన దరఖాస్తు ఏ దశలో ఉందో తెలుసుకోవాలని కోరినా స్పష్టమైన సమాచారం అందలేదని తెలిపారు.ఆయన ప్రకారం, సంబంధిత కార్యాలయాన్ని ప్రత్యక్షంగా కలిసినా, ఫోన్ ద్వారా సంప్రదించినా సరైన స్పందన లభించలేదని చెబుతున్నారు. ప్రజా సమస్యలపై సమయపాలనతో స్పందించాల్సిన అధికారులు ఆలస్యం చేయడం వల్ల సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. గృహ నిర్మాణ పథకం ఆశలు ఆవేదనగా మారిన ఘటన ఖమనా గ్రామానికి చెందిన లోబడే సోని అనే మహిళకు ప్రభుత్వం గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరైనట్లు అధికారిక పత్రాలు అందించబడ్డాయి. పాత ఇల్లు శిథిలావస్థలో ఉండడంతో కుటుంబం ఆనందంగా కొత్త నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అప్పులు చేసి, బంధువుల సహాయం తీసుకుని పనులు ప్రారంభించారు. కానీ ప్రభుత్వం నుంచి విడుదలయ్యే తొలి విడత నిధులు ఖాతాలో జమ కాలేదు. కార్యాలయాన్ని సంప్రదించగా, ఇప్పటికే లక్ష రూపాయలు జమ అయ్యాయి అని తెలియజేసినట్లు బాధితురాలు పేర్కొన్నారు. ఒకే పేరు తప్పు ఖాతాలో నిధుల జమ అనుమానంతో బాధితురాలు బ్యాంకులో విచారణ చేయగా అసలు విషయం బయటపడింది. ఇదే గ్రామానికి చెందిన మరో మహిళ కూడా లోబడే సోని పేరుతో ఉండడంతో, అసలు లబ్ధిదారురాలి ఖాతాకు బదులుగా మరొకరి ఖాతాలో నిధులు జమ అయినట్లు తెలిసింది.ఆధార్ సంఖ్య, బ్యాంక్ ఖాతా వివరాలు, పథకం రిజిస్ట్రేషన్ సమాచారం ఉన్నప్పటికీ ఈ పొరపాటు ఎలా జరిగిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రామస్తులు దీనిని పరిపాలనా నిర్లక్ష్యంగా అభివర్ణిస్తున్నారు.బాధిత కుటుంబం మరియు గ్రామస్తుల ప్రకారం, కార్యాలయాన్ని సంప్రదించినప్పటికీ సరైన స్పష్టత లభించలేదని ఆరోపించారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి, తప్పులను సరిదిద్దే బాధ్యత అధికారులదేనని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అప్పుల్లో కూరుకుపోయిన కుటుంబం పాత ఇల్లు కూల్చివేసి కొత్త నిర్మాణం ప్రారంభించిన కుటుంబం ఇప్పుడు మధ్యలో నిలిచిపోయిన పనులతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. అప్పులు చేసిన కారణంగా ఆర్థిక ఒత్తిడి పెరిగింది. వర్షాకాలం సమీపిస్తుండటంతో నివాస సమస్య తలెత్తే అవకాశముంది. ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ముందుకు వచ్చాం. ఇప్పుడు పనులు ఆగిపోయాయి. మా పరిస్థితి ఎవరూ చూడడం లేదు, అని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుగా జమ అయిన నిధులను సరిచేసి అసలైన లబ్ధిదారురాలికి వెంటనే అందించాలి,బాధ్యులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని,ఒకే పేర్లు ఉన్న సందర్భాల్లో కఠిన ధృవీకరణ విధానం అమలు చేయాలి, భూ సమస్యలపై పెండింగ్ ఫిర్యాదులకు సమయపాలనతో పరిష్కారం చూపాలి.పారదర్శకత అవసరం ప్రభుత్వ పథకాల ప్రధాన లక్ష్యం పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం.

# బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఉత్సాహంగా పోలింగ్ 74.85 శాతం ఓటింగ్ నమోదు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 11 ప్రజాజ్యోతి :** బెల్లంపల్లి మున్సిపాలిటీలో నిర్వహించిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఉత్సాహంగా, ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా, ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన కొద్ది గంటలలోనే అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల సందడి కనిపించింది. మొత్తం 34 వార్డులకు గాను ఏర్పాటు చేసిన 68 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల లోపే ఓటర్ల బారులు తీరిన దృశ్యం కనిపించింది. మహిళలు, వృద్ధులు, యువ ఓటర్లు అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన పోలింగ్‌లో క్యుములేటివ్‌గా మొత్తం 33,350 ఓట్లు పోలయ్యాయి. ఇది 74.85 శాతం పోలింగ్గా నమోదు కావడం విశేషం. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఓటర్ల భాగస్వామ్యం గణనీయంగా పెరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆయా పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును స్వయంగా పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించడంతో పాటు, నిరంతర నిఘా కొనసాగించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను



పోలీసు ఉన్నత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించడంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తంగా బెల్లంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ విజయవంతంగా కొనసాగిందని అధికారులు తెలిపారు.



# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతం

**మంచిర్యాల, 11, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో బుధవారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీప ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన స్వయంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించడంతో పాటు, పోలింగ్ సిబ్బందికి తగు సూచనలు చేస్తూ అవసరమైన చర్యలు తీసుకున్నారు.సాయంత్రం ఐదు గంటల లోపు పోలింగ్ కేంద్రాల గేట్లను మూసివేయగా, అప్పటికి లోపల ఉన్న ఓటర్లందరికీ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఓటర్లకు కనీస సౌకర్యాలైన తాగునీరు, నీడ ఏర్పాట్లు చేయగా, పోలీస్ సిబ్బంది ఉన్నతాధికారుల పర్యవేక్షణలో భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. అయితే, కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రధాన పార్టీల కార్యకర్తల మధ్య స్వల్ప వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో మాత్రమే ప్రచారానికి అనుమతి ఉండగా, కొంతమంది నేతలు నిబంధనలకు విరుద్ధంగా కేంద్రాల సమీపానికి చేరుకుని ప్రచారం చేయడంతో పోలీసు అధికారులు వారిని అక్కడి నుంచి పంపించారు. పలు పోలింగ్ కేంద్రాల సమీపంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు టేబుళ్లు ఏర్పాటు చేసి ఓటర్ లిస్టులతో పాటు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తూ, తమ పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలని కోరుతూ ఓటర్లను వెంటపడ్డారు. పార్టీ కండువాలు, జెండాలతో కార్యకర్తలు కనిపించడంతో కాషాయం, గులాబీ, కుంకుమ రంగులతో పోలింగ్ కేంద్రాల పరిసరాలు కలర్‌ఫుల్‌గా మారాయి. వివిధ పార్టీల కార్పొరేటర్ అభ్యర్థులు కూడా అక్కడే ఉండి దండాలు పెడుతూ తమ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సమస్త దృశ్యాలను ఓటర్లు ఆసక్తిగా గమనిస్తూ, క్రమబద్ధంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకుని ఇళ్లకు చేరుకున్నారు. మొత్తంగా ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా ముగిశాయని అధికారులు తెలిపారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 64.90 శాతం పోలింగ్

**మంచిర్యాల, 11,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం నిర్వహించిన ఎన్నికల్లో సాయంత్రం ఐదు గంటల వరకు 64.9 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా అదరపు ఎన్నికల అధికారి ప్రకటించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 60 వార్డుల్లో మొత్తం 1,81,778 మంది ఓటర్లు ఉండగా, ప్రతి రెండు గంటలకు ఒకసారి డివిజన్ వారీగా పోలింగ్ శాతాన్ని నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ సమయం ముగిసే సమయానికి (సా.5 గంటల వరకు) పురుష ఓటర్లు 58,726 మంది, మహిళా ఓటర్లు 59,252 మంది కలిపి మొత్తం 1,17,982 మంది, ఇతరులు 4 గురు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. దీంతో ఓవరాల్‌గా 64.9 శాతం పోలింగ్ నమోదైంది.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు పోటీ చేశారు. పోలింగ్ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రంగా స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈనెల 13న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఫలితాల కోసం పోటీ చేసిన అభ్యర్థులు, పార్టీ నాయకులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# నేటి రాజకీయ సమ్మెలకు భారతీయ మజ్దూర్ సంఘ్ దూరం

**మంచిర్యాల, 11, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** నేడు (ఫిబ్రవరి 12) జరగనున్న దేశవ్యాప్త రాజకీయ సమ్మెలకు భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) దూరంగా ఉంటుందని అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్ అనుబంధ సంఘం) కార్యదర్శి, జాతీయ ద్వైపాక్షిక బొగ్గు పరిశ్రమ కమిటీ సభ్యులు పి. మాధవ నాయక్ "ప్రజా జ్యోతి " తో తెలిపారు. గత 15 సంవత్సరాలుగా ప్రతి ఏడాది ఒకరోజు చొప్పున రాజకీయ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న సమ్మెల ద్వారా కార్మికులకు ఏమి లాభం చేకూరిందో, ఎక్కడ సాధించారో, ఎవరి ప్రయోజనాల కోసం ఈ సమ్మెలు జరుగుతున్నాయో కార్మికులకు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి సంస్థ గత 12 సంవత్సరాలుగా రాజకీయ నాయకులకు "నిధుల వనరు"గా మారిపోయిందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వ విద్యుత్ సంస్థలు --- విద్యుత్ పంపిణీ సంస్థ (ట్రాన్స్కో), విద్యుత్ ఉత్పత్తి సంస్థ (జెన్కో) వద్ద సుమారు రూ.50 వేల కోట్ల బకాయిలు ఉండటంతో సింగరేణి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందన్నారు. ఈ బకాయిల వసూలు కోసం లేదా సింగరేణి పరిరక్షణ కోసం ఏనాడైనా ఈ రాజకీయ కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయా? అని ప్రశ్నించారు. ఏడాదికి ఒకరోజు సమ్మెలతో ప్రయోజనం లేదన్నారు .కార్మిక రంగం సంక్షోభంలో ఉందని చెబుతూ, కార్మికులను ముందుపెట్టి స్వలాభాలు, రాజకీయ అవసరాల కోసం ఈ సమ్మెలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. సంవత్సరానికి ఒకరోజు చేసే సమ్మెల వల్ల కార్మికులకు ఎలాంటి లాభం చేకూరలేదన్నారు. నిజంగా కార్మిక సంక్షేమమే లక్ష్యమైతే, రాజకీయ అజెండాలు, జెండాలను పక్కనపెట్టి కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడేందుకు సిద్ధమా? అని భారతీయ మజ్దూర్ సంఘ్ ప్రశ్నించింది. కనీస వేతనాలపై వాస్తవాలు ఇలా ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం 2014లోనే కనీస వేతనాలను పెంచిందని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు లివేరియబుల్ డియర్‌నెస్ అలవెన్స్ (మార్పిడి భత్యం)లితో కలిపి కనీస వేతనం 21 వేలు -గా ఉందన్నారు. అయితే రాష్ట్ర పరిధిలోని పరిశ్రమల్లో కాంట్రాక్ట్ (ఒప్పంద) కార్మికులకు కేవలం 12 వేల 300 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. ఈ వ్యత్యాసంపై గత 15 సంవత్సరాలుగా బీఎంఎస్ రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. పని గంటలపై అపోహలని అన్నారు .దేశవ్యాప్తంగా వారానికి పని గంటలు 48 గంటలేనని స్పష్టం చేశారు. దీనికంటే ఎక్కువ పని చేస్తే అదనపు వేతనం లేదా పరిహార సెలవులు చట్టబద్ధమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విధానం ప్రకారం రోజుకు 12 గంటలు పనిచేస్తే, వారానికి నాలుగు రోజులు మాత్రమే పని చేయాల్సి ఉంటుందన్నారు. అయినప్పటికీ మొత్తం పని గంటలు 48 గంటలకే పరిమితమవుతాయని తెలిపారు. ఇది ఎక్కడా బలవంతం కాదని, పరిశ్రమల యాజమాన్యాల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందన్నారు. కార్మిక చట్టాల సమాహారంపై (లేబర్ కోడ్స్) బీఎంఎస్ వైఖరిని వివరించారు .దేశంలో అమలులో ఉన్న అనేక కార్మిక చట్టాలు బ్రిటిష్ పాలన కాలానికి చెందినవని, ఇవి కేవలం 7 కోట్ల మంది కార్మికులకే ప్రయోజనం చేకూరుస్తున్నాయని తెలిపారు.



## రబీ పంట పైనే రైతు ఆశలు

**నేరడిగొండ ఫిబ్రవరి 11 ( ప్రజాజ్యోతి):** ఈ సంవత్సరం కురిసిన అధిక వర్షాల వల్ల నేరడిగొండ మండలంలో పెద్ద మొత్తంలో సాగు చేసే మెట్ట పంటలైన పత్తి సోయాబీన్ పంటలు దెబ్బ తినడంతో నీటిపారుదల సౌకర్యం గల భూగర్భ జలాలు అధికంగా ఉన్న కుమారి, కుప్టి, గాజిలి, గాంధారి,తరుణం, వాంకిడి, వాగ్దారి, సవర్గం,బుద్ధికొండ,లింగట్ల, కోర్టికల్, కుంటాల,నారాయణపూర్, సుర్జాపూర్, బుగ్గారం, కుంటాల,తదితర గ్రామాల్లో ఎక్కువ మొత్తంలో వర్షాకలంలోని పంటల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడానికి ప్రత్యామ్నాయంగా జొన్న, మొక్కజొన్న, శనగా పంటలను పెద్ద మొత్తంలో సాగు చేశారు. కానీ ప్రభుత్వం ఆక మార్క్ పేడ్ ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేస్తేనే రైతాంగం కష్టానికి ఫలితం దక్కుతుందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. దీనికోసం ఇప్పటినుంచి ప్రభుత్వం సంబంధిత అధికార యంత్రాంగం ఒక ప్రణాళిక రూపొందించుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని ఆశిస్తున్నారు. లేకుంటే రైతుల బతుకులు అగమ్య గోచరంగా మారుతాయి అని వారు పేర్కొంటున్నారు.



## భారీ మెజారిటీతో విజయం నాదే - 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని ధారావత్ జయంతి ప్రవీణ్



**వాంకిడి,పీబ్రవరి 11( ప్రజా జ్యోతి ):** ఆసిఫాబాద్ మంున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా జరిగిన పోలింగ్ సరళిపై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని ధారావత్ జయంతి ప్రవీణ్ పూర్తి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పోలింగ్ ముగిసిన అనంతరం ఆమె తన మద్దతుదారులతో కలిసి మాట్లాడుతూ.. వార్డు ప్రజల ఆశీస్సులు తనపై ఉన్నాయని, భారీ మెజారిటీతో గెలవబోతున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని తనకు ఓటు వేసిన ఓటర్లందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపు కోసం గత కొన్ని రోజులుగా అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు తన మద్దతుదారులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## 15వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరనుందన్న ధీమా

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 11 ప్రజా జ్యోతి:** మున్సిపల్ 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతోందని ఆ వార్డు అభ్యర్థి అబ్దుల్లా ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పోలింగ్ ముగిసిన తర్వాత ఆయన తన మద్దతుదారులతో కలసి మాట్లాడుతూ, ప్రజల ఉత్సాహాన్ని బట్టి తాము గెలుస్తామని తెలిపారు. వార్డు ప్రజలు, ముఖ్యంగా యువత, మహిళలు మరియు మైనారిటీ వర్గాలవారు కాంగ్రెస్ పార్టీ వైపు స్పష్టమైన మొగ్గు చూపారని అబ్దుల్లా పేర్కొన్నారు. అబ్దుల్లా మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మా వార్డులో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకమే మా విజయానికి కారణం" అని చెప్పారు. ప్రచార సమయంలో ప్రజల నుంచి లభించిన అపూర్వ స్పందన మరియు నేటి ఓటింగ్ ఫలితాలను బట్టి తన గెలుపు ఖాయం అని ఆయన తెలిపారు. అదే సమయంలో, రాత్రింబవళ్లు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఓటర్లకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అబ్దుల్లా చెప్పినట్లుగా, ఫలితాలు వచ్చే 13వ తేదీన, ఆయన భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## టిఆర్ఎస్ [డి] పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురా లుగా సంబర్ సంబర్ కార్ సంగీత

**మంచిర్యాల్ జిల్లా అధ్యక్షులు గా ఠాగూర్ సుశీల్ కుమార్**

**టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్**

**ఫిబ్రవరి 11, సిర్పూర్ (టి) నియోజకవర్గం ప్రజా జ్యోతి:** మంచిర్యాల్ జిల్లా చెన్నూరు పట్టణానికి చెందిన ఠాగూర్ సుశీల్ కుమార్ కు టిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల్ జిల్లా అధ్య క్షులుగా,అదేవిధంగా సంబర్కార్ సంగీత కు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ నియమిం చారు.తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఆదేశాల మేరకు, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోలేటి శంకర్ గౌడ్ నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. వీరికి నియామక ఉత్తర్వులు అందించారు. అనంతరం టిఆర్ఎస్ (డి)పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ జనరల్ సెక్రెటరీ మారముళ్ళ మల్లన్న, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కంటే కుమారస్వామి తో కలిసి టిఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోలేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ..రాష్ట్ర అధినేత నరాల సత్యనారాయణ నాయకత్వంలో మంచిర్యాల్ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ బలోపేతం కొరకు పాటుపడాలని ఆకాక్షించారు.పార్టీ సూచనలను తూచ తప్పకుండా పాటించి ఆదేశాలను అనుసరించాలని సూచించారు.అనంతరం నియామకమైన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఠాగూర్ సుశీల్ కుమార్,రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యాక్షులు సంబర్ కాల్ సంగీత మాట్లాడుతూ.. మా యొక్క నియామకానికి కృషి చేసిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ కు హృదయపూర్వకంగా కృతజ్ఞత లు తెలియజేశారు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు పాటుపడు తామని అన్నారు.



# బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం భద్రం

**13న తేలనున్న అదృష్టం గెలుపు మాధంటే మాదేనంటూ బెట్టింగులు**

**ఖానాపూర్ ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీలో 12 వార్డులకు కౌన్సిలర్ ఎన్నికలు బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం5 గంటల వరకు పోలింగ్జరిగింది దీనికోసం ఎన్నికల అధికారులతో పాటు పోలీస్ సిబ్బంది అనేక చర్యలు తీసుకొని సిద్ధం కాగా ఆయా అధికార కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ బి ఆర్ ఎస్ లకు చెందిన 36మంది, 12 మంది చొప్పున చేత గుర్తు, కమలం,కారు గుర్తులు, కాగా బీఎస్పీ నుండి 2ఏనుగు గుర్తు ఎంఐఎం గాలిపటం పార్టీలతో2 తోపాటు 12 వార్డుల్లో 18 మంది స్వతంత్ర అభ్యర్థులుగా మొత్తం కౌన్సిలర్లు 56 మంది ఓటర్ల చేతిలో ఓటు తీసుకొని బాక్సులలో భద్రం చేసి 13 ఫిబ్రవరి శుక్రవారం కౌంటింగ్ ద్వారా భవితవ్యం చేర్చుకొని అదృష్టాన్ని తేల్చు కొనున్నారు బ్యాలెట్ బాక్సుల్లో ఓటర్లు బంధించిన వాటిని సాయంత్రం 5 తర్వాత ఎన్నికల అధికారులు సీజ్ చేసి బ్యాలెట్ బాక్స్ లను జిల్లా కేంద్రాల్లో భద్రం చేసి 13న ఉదయం అభ్యర్థుల ఏజెంట్ల అధికారుల సమక్షంలో ఓపెన్ చేసి భవితవ్యాన్ని లెక్కింపుతో అభ్యర్థుల అదృష్టాన్ని తేల్చనున్నారు అప్పటివరకు పోటీలో ఉన్న అభ్యర్థులు ఉత్కంఠతో సాగుతూ జయాపజయాలపై చర్చలు బెట్టింగులు చేసుకుంటూ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా అధ్యక్షులు వెడమబొజ్జు పటేల్ జిల్లాలో నిర్మల్ ఖానాపూర్ బైంసా చైర్మన్ స్థానాలు వస్తా గతం అంటూ ధీమా వ్యక్తం చేయగా ఖానాపూర్లో కాషాయ జెండా ఖాయమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్, గులాబీ జెండా నే ఎగురుతుందని టిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయకులు దిమా వ్యక్తం చేస్తున్నారు ఫలితాల్లో ఏ రంగు జెండా ఎగరనుందో వేచి చూడాల్సిందే.

# భల్లూకం.. జర భద్రం కొడుకో

**బోథ్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** బోథ్ ప్రాంత అడవులలో ఎలుగుబంటి సంచరిస్తున్నట్లుగా అటవీ క్షేత్ర అధికారి సే ప్రణయ్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రాత్రి మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో మహారాష్ట్ర కు చెందిన పలువురిపై ఎలుగుబంటి దాడి చేసినట్లుగా పేర్కొన్నారు. దీంతో పలువురు తీవ్ర గాయాలైనట్లుగా అక్కడ అధికారులతో సమాచారం ఉన్నట్లుగా తెలిపారు. ముఖ్యంగా బోథ్ అటవీ ప్రాంతంలోకి ఆ ఎలుగుబంటి ప్రవేశించినట్లుగా పేర్కొన్నారు. కావున అడవికి సమీపాన ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా



అడవిలోకి ఎవరు వెళ్ళవద్దని కోరారు. ఎలుగుబంటి కాకుండా వివిధ రకాల వన్యప్రాణులు ఉండడం మూలంగా దాడి చేసే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. అలాగే అనవసరంగా అడవులలోకి ఎవరు ప్రవేశించరాదని తెలిపారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంతంగా పుర పోలింగ్

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాం తంగా ముగిసాయి. గతవారం రోజుల పాటు హోరా హోరీగా జరిగిన ఈ మున్సిపల్ ఫోరు బుధవారానికి ముగిసింది. హో రాహోరీగా పోరాడిన అభ్యర్థు ల భవితవ్యం ఇక బ్యాలేట్ బా క్సుల్లో సంక్షిప్తమయింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య పో లింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు, పోలీసులు ఒక్క సారి గా ఊపిరి పీల్చుకున్నా రు. అక్కడక్కడ చెదురు ము దురు సంఘటనలు కూడా చో టు చేసుకున్నాయి. ఆదిలా బాద్ లోని రామ్ నగర్ ఉన్న పోలింగ్ బూత్ లో ఒక యు వ తి కత్తి పట్టుకొని ఓటేయడానికి వెళ్ళగా పోలీసులు ఆమెను గ్రహించి పట్టుకొని పోలీస్ స్టేష న్ తరలించారు. ఖానాపూర్ లో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయ కులు మధ్య కొద్ది సేపు వాగ్వి వాదం చోటుచేసుకుని ఘర్షణ కు దారితీసింది. ఇదిలా ఉండ గా మంచిర్యాల జిల్లా లక్షేట్టి పేటలో ఓ బిఆర్ఎస్ పార్టీ నా యకుడు పోలింగ్ ఏజెంటుగా వ్యవహరిస్తూ తరచుగా బయ టకు రావడంతో పోలీసులు ఆ యనను అడ్డగించి నిలదీయ డంతో ఇరువురి మధ్య తోపు లాట జరిగింది. దీంతో ఆ నా యకుడు పోలీసులకు తిరగ బడటంతో ఇక చేసేది ఏమీ లే క ఆ నాయకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కొద్దిసేపు ఇ క్కడ కూడా బిఆర్ఎస్, కాంగ్రె స్ పార్టీ నాయకులకు వాగ్వా దం చోటుచేసుకుంది. దీంతో పాటుగా మంచిర్యాల, బెల్లం పల్లి, ఆసిఫాబాద్ లో కూడా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నా యకుల మధ్య అక్కడక్కడ వాగివాదం చోటు చేసుకుంది ఎక్కడికెల్లి ఆదిలాబాద్ ఉమ్మ డి జిల్లాలో ప్రశాంతంగా పోలిం గ్ ముగిసింది. అదిలాబాద్ మున్సిపాలిటీ లో 49 వార్డు లకు గాను 216 పోలింగ్ స్టేష న్ లో ఏర్పాటు



చేశారు. ఇం దులో మొత్తం 1,43,655 మం ది ఓటర్లకు గాను 99,183 మం ది ఓటర్లు తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. అదిలాబాద్ లో 69.04% పో లింగ్ నమోదయింది. ఇదిలా ఉండగా నిర్మల్ జిల్లా లో ఉన్న 3 మున్సిపాలిటీ ల్లో కూడా పో లింగ్ ప్రశాంతంగానే జరిగింది. నిర్మల్ మున్సిపాలి టీలో 98,2 04 మంది ఓటర్లకు గాను 61, 907 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. అంటే 63.04% పోలిం గ్ నమోదయింది. ఇదిలా ఉం డగా ఇదే జిల్లాలో ఖానాపూర్ మున్సిపాలిటీలో 12 వార్డుల కు గాను 25 పోలింగ్ స్టేషన్ లలో ఏర్పాటు చేశారు. మొ త్తం 17 693 మంది ఓటర్లకు గా ను 10605 మంది తమ ఓటు హక్కును వినియోగించు కోగా ఇక్కడ 59.94% పోలింగ్ నమోదయింది. ఇక ఇదే జిల్లా లో భైంసా మున్సిపాలిటీలో ఎ న్నికలు ప్రశాంతంగాజరిగాయి. ఇక్కడ భారీ పోలీసు బందోబ స్తును ఏర్పాటు చేశారు. భైంసా మున్సిపాలిటీలో మొత్తం 26 వార్డులకు గాను 75 పోలింగ్ స్టే షన్ లు ఏర్పాటు చేయగా 51, 118 మంది ఓటర్లకు గాను 26, 480 మంది తమ ఓటు హక్కు ను వినియోగించు కోగా ఇక్కడ అతి తక్కువగా 51.80 శాతం పోలింగ్ మాత్రమే నమోదు అ యింది.



# నీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక దృష్టి

**అబ్దుల్లాపూర్ సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న**

**లోకేశ్వరం ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి సమస్య రాకుండా పటిష్ట చర్యలు చేపడతామని సర్పంచ్ దడిగే జయలలిత అన్నారు బుధవారం రోజున ఆమె అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు తొందరగా పూర్తి చేయాలని రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయినాథ్ వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి రాజు కరోబార్ సతీష్ గ్రామ అభివృద్ధి కోశాధికారి సాయి రెడ్డి నాయకులు తోట గంగాధర్ జడల భోజన్న అంగన్వాడి టీచర్లు ఆశ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఖానాపూర్ మున్సిపాలిటీలో ఓటు హక్కు వినియోగించుకున్న కురువృద్ధులు వికలాంగులు

**ఖానాపూర్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి బుధవారం జరిగిన 12 వార్డులలో ఎన్నికలు జరిగిన సందర్భంగా బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటుకు ప్రాధాన్యత నిస్తూ వికలాంగులను కురువృద్ధులను సైతం ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు తరలించి వారిని వీల్ చర్లలో తీసుకెల్లి ఓటు హక్కును వినియోగించుకునేలా చేశారు కుల మతాల కతి తంగా ఓటు హక్కును సుమారు 80% వినియోగించుకున్నారు ఇందులో మహిళలు అధిక శాతం ఓటింగ్లో పాల్గొనడం గమనార్హం



# ఈజియస్ సామాజిక తణికీ గ్రామ సభ

**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** మండలంలోని మునిపెల్లి గ్రామంలో ఈజీయస్ సామాజిక తణికీ గ్రామ సభను బుదవారం రోజున నిర్వహించారు. 2025-26 సంవత్సరంలో గ్రామంలో నిర్వహించిన మహాత్మగాంధీ జాతీయ ఉపాది హామి పనులకు సంబందించి జరిపిన సామాజిక తణికీ నివేధికను ఈ సబలో చదివి వినిపించారు. గ్రామానికి మంజూరైన నిధులు,పూర్తి చేసిన పనులు,లబ్దిపొందిన కుటుంబాలు, సామాజిక తణికీలో బయటపడిన విషయాలను డి ఆర్పీలు వివరించారు. ఈ కార్యక్రమంలో స్తానిక సర్పంచ్ మేడిపెల్లి సునీత గంగాధర్,ఉప సర్పంచ్ నూతికాడి రంజిత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి అరుణ,పూర్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జి.సుజాత, జి. ఇందిర,ఆశ కార్యకర్త జి. అనురాధ,వార్డు మెంబర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# అసాంఘికం వైపు నుంచి భక్తి భావనలోకి







**నేడు గుబిడిలో భజన పోటీలు**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న మా రుమూల భీంపూర్ మండలం గుబిడి గ్రామం ఇప్పుడిప్పుడే అసాంఘిక కార్యకలాపాలకు దూరమై భక్తి భావన వైపు పరు గులు తీస్తోంది. గత 20 ఏళ్లు గా ఆ గ్రామంలో మెల్లి మెల్లిగా భక్తి వైపు యువత అడుగులు వేస్తోంది. అసాంఘిక కార్యకలా పాలకు పూర్తిగా దూర మవు తోంది. గత 20 ఏళ్ల క్రితం ఈ గ్రామంలో సప్త ప్రారంభమైంది. ఈ సప్త లో బోధించే బోధనలు వారి ని భక్తి క్రమ శిక్షణ వైపు నడిపిస్తున్నాయి. ప్రతీ సంవ త్సరం క్రమం తప్పకుండా ఈ గ్రామంలో సప్త నిర్వహిస్తూ వ స్తున్నారు. అప్పటి నుంచే యు వత ఆ సప్తను జ్ఞప్తికి తెచ్చు కుంటూ ప్రతి సంవత్సరం సప్త నిర్వహిస్తూ యువత భక్తులు పెరిగిపోతున్నారు. ఒకప్పుడు అసాంఘిక కార్యకలా పాలకు, మద్యం, మాంసాహా రాలకు నెలవుగా ఉన్న ఈ గ్రామం నే డు వాటిని దూరం చేస్తోంది. ఈ సప్త ముఖ్యంగా యువత ను ఆకట్టుకుంటుంది. మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు లో ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం గుబిడి గ్రామంలో గ్రామస్థులు ఐక్యతగా హను మాన్ ఆలయం ను నిర్మించు కున్నారు. ఆ తర్వాత కొన్నాళ్ల కు శబరి మాతా ఆలయం ని ర్మించుకున్నారు. ఈ ఆల యా లలో ప్రతీ సంవత్సరం సప్త ని ర్వహిస్తూ వస్తున్నారు. ఈ సప్త లో యువత నడుచుకునే స న్మార్గాలను బోధిస్తారు. ఈ భో దనలకు యువత మంత్ర ము గ్ధులవుతారు. ఈ బోధన లతో గ్రామ యువకులలో మార్పు వ స్తుంది. పూర్తిగా చెడు వ్యసనా లు మద్యం సేవించడం, మాం సాహారం తినడం పూర్తిగా మా నేస్తున్నారు. భక్తి గీతాలు పా డుతూ, భక్తి శ్రద్ధలతో పూజలు చేయడం, ప్రతి రోజు ఆల యా లకు వెల్లడం దైవ దర్శనం చే సుకుని పనులు ఆరంభించ డం లాంటి కార్యక్రమాలు చే స్తూ ఒక క్రమ శిక్షణ, భక్తి భావన పెంపొందించు కుంటున్నారు. మండలంలోనే ఆదర్శ గ్రామంగా వెలుగుతోంది.

**నేడు భజన పోటీలు**

మహాశివరాత్రి పర్వదినం, శబరి మాతా ఆలయవార్షికోత్సవం ను పురస్కరించుకుని నేడుగు రువారం గుభిడి గ్రామంలో భజన పోటీలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఈ పోటీలు ప్రారంభం అవుతా యి. ఇందులో గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేస్తారు. ఈ పోటీలో పా ల్గొనే వారు ముందుగా రూ 5 వందలు ఎంట్రీ ఫీజు చెల్లిం చా ల్సి ఉంటుంది. ఈ పోటీలో గె లిచిన వారికి మొదటి బహు మతి రూ 15 వేలు చెల్లించే దుకు కీ.శే. బొల్లాపల్లి సంతోష్ యాదవ్ స్మారకార్థం ఆయన కుమారుడు గొల్లపెల్లి అక్షయ్ యాదవ్ ముందుకు వచ్చారు. ఇక 2 వ బహుమతి రూ 11 వే లు అన్నం మల్లుబాయి రాము లు స్మారకార్థం బులిపెల్లి అక్ష య్ యాదవ్ అందజేసేందుకు ముందుకు వచ్చారు. 3వ బ హుమతి 7వేల రూపాయలు మేకలి ప్రవీణ్ యాదవ్ అందిం చేందుకు ముందుకు రాగా 4వ బహుమతి రూ 5 వేలు కీర్తి శే షులు తుడి చిన్నయ్య స్మార కార్థం తోడి దేవన్న యాదవ్ అందించనున్నారు. 5వ బహు మతి రూ 3 వేలు గేడెం పురు షోత్తం అందించేందుకు సిద్ధ మయ్యారు. దీంతో పాటుగా ప్రోత్సాహక బహుమతులు ఉత్తమ గాయకుడు, ఉత్తమ తబలా కళాకారుడు, ఉత్తమ హార్మోనియం కళాకారులకు వెయ్యి రూపాయల చొప్పున వేల్పుల ప్రతాప్ యాదవ్, అం గ నగేష్ యాదవ్, కుంట అశో క్ యాదవ్ లు ఇచ్చేందుకు సి ద్ధమయ్యారు. ఈ భజన పోటీ లు నేడు సాయంత్రం అంగ రం గ వైభవంగా ప్రారంభించేందు కు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో అన్నదా న కార్యక్రమం కూడా నిర్వహిం చనున్నారు.

# 32 వ వార్డు లో ఓటు వేసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు బుధ వారం ఆది లాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని 36వ వార్డు రవీంద్రనగర్ లో తన ఓటు హక్కును విని యోగించుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల ముఖాల్లో కనిపిస్తున్న చి రునవ్వులు, ఉత్సాహాన్ని గమ నిస్తే భారతీయ జనతా పార్టీకి ప్రజలు సంపూర్ణ మద్దతు అం దిస్తున్నారని స్పష్టంగా తెలు స్తోందన్నారు. ప్రధాని



నరేంద్ర మోదీ కి కానుకగా ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవిని బీ జేపీ గెలుచుకుంటుందని ప్రజ లు నమ్మకంతో ఉన్నారని తెలి పారు. అదేవిధంగా, ఆదిలాబా ద్ మున్సిపాలిటీ అభివృద్ధి పూర్తిస్థాయిలో జరగాలంటే బీజేపీ పాలన మాత్రమే సాధ్య మని పేర్కొన్నారు. కేంద్ర ప్రభు త్వ సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయ డమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రజలందరూ బీజేపీకి ఓటు వే సి అభివృద్ధి బాటలో అడుగు లు వేయాలని ఎమ్మెల్యే పా యల్ శంకర్ పిలుపునిచ్చారు.

# మంచిర్యాల లో ఓటు వేసిన మంత్రి వివేక్

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా హైటెక్ సిటీ లోని 227వ బూత్‌లో రాష్ట్ర కార్మిక, ఉపాధి గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నివా సం నుంచి నడుచు కుంటూ వెళ్లి మంత్రి ఓటు వేశారు. ప్ర జాస్వామ్యంలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ ప్రజాపాలన ప్రభుత్వంలో పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జ రిగాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారని తెలిపా రు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ప్ప టికీ, ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టి సంక్షే మ పథకాలను సమర్థంగా అ మలు చేస్తోందని చెప్పారు. ప్రజాపాలనలో ఎక్కడా పోలీ సుల ఒత్తిడి లేదని మంత్రి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసు లను ఉపయోగించి ఇష్టారా జ్యంగా వ్యవహరించిన సంఘ టనలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యా న్ని ఖూనీ చేసి, బెదిరింపుల ద్వారా ఎన్నికలు లేకుండా ఏక గ్రీవాల పేరుతో ప్రజలను ఓటు హక్కు వినియోగించకుండా చే సిన సందర్భాలు గతంలో ఉ న్నాయని గుర్తు చేశారు.

# పోలింగ్ కేంద్రాల సమీపంలో డబ్బులు పంచిన ఇద్దరిపై కేసు



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి):** ఎన్నికల నియమావళిని ఉల్లం ఘిస్తూ పోలింగ్ కేంద్రాల సమీ పంలో ఓటర్లను ప్రలోభపెట్టే ఉ ద్దేశంతో నగదు పంచుతున్న ఇ ద్దరిపై ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ బి. సు నీల్ కుమార్ తెలిపారు. పోలీ సులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా, పోలింగ్ కేంద్రాల వ ద్ద నగదు పంపిణీ చేస్తూ ఇద్ద రు వ్యక్తులు పట్టుబడ్డారు. వా రి వద్ద నుండి నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి వి చారణ చేపట్టారు.

**పట్టుబడ్డ వారి వివరాలు:**

1) కాటిపెల్లి రాజా రెడ్డి(61) o/శీ హనుమంత్ రెడ్డి, స్వస్థలం: పిప్పర్వాడ గ్రామం, బోరాజ్ మండలం, ప్రస్తుతం: విద్యా నగర్, ఆదిలాబాద్ వద్ద

**స్వాధీనం చేసిన నగదు: రూ. 3,440/-.**

2) మేకల కృష్ణ కుమార్(32) o/శీ మల్లేష్, నివాసం: భుక్తా పూర్, ఆదిలాబాద్ వద్ద స్వా ధీనం చేసిన నగదు: రూ. 2,70 0 లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయం లో ఓటర్లను నగదు, బహుమ తులు లేదా ఇతర ప్రలోభాల తో ప్రభావితం చేయడం చట్టరీ త్యా నేరమని సీఐ తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఎటు వంటి ప్రలోభాలకు లోనుకా కుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవా లని, అనుమానాస్పద కార్యక లాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అం దించాలని కోరారు.

# టీటీడీసీలో వెబ్‌కాస్టింగ్ ఏర్పా ట్లను పరిశీలించిన కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ లో భాగంగా స్థానిక టీటీడీసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ వ్యవస్థను జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. పో లింగ్ ప్రక్రియ పారదర్శకంగా,ప్ర శాంత వాతావరణంలో సాగే దుకు వెబ్‌కాస్టింగ్ కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ సం దర్భంగా ట్రైనింగ్ కలెక్టర్ సలో ని చాబ్రతో కలిసి కేంద్రంలో ఉ న్న సాంకేతిక సదుపాయాలు, మానిటరింగ్ విధానాన్ని సమీ క్షించారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల పరిస్థితిని ని రంతరం పర్యవేక్షించాలని, ఎ లాంటి అంతరాయాలు లేకుం డా సిబ్బంది అప్రమత్తంగా ఉం డాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఆదిలాబాద్ లో ప్రశాంతంగా ముగిసిన మున్సిపోల్స్



**69.04 శాతం పోలింగ్ నమోదు**

**తగ్గిన 3 % మహిళా ఓటర్లు**

**ఆదిలాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ మున్సిపల్ పరిధి లో పోలింగ్ ప్రశాంతంగా జరి గింది. భారీ పోలీసు బందోబ స్తు మధ్య మున్సిపల్ ఎన్నిక లు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. రాంనగర్ ఓ వార్డు లో ఓ యువతి తన ఓటు హక్కును వినియోగించు కునేందుకు చేతిలో ఒక కత్తి పట్టుకొని ఓటేయడానికి వెళ్ళ గా పోలీసులు ఆమెను గ్రహిం చి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆదిలాబాద్ ము న్సిపలిటీలోమొత్తం 49 వార్డు లు ఉండగా మొత్తం ఓటర్లు 1,43,655 మంది ఉన్నారు. ఇందులో పురుషులు 69,813 మంది ఉండగా మహిళలు 73, 836 మంది ఇతరులు 6 గురు ఓటర్లు ఉన్నారు. మొత్తం 216 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చే శారు. ఉదయం 9 గంటల వర కు 10.7% ఓటింగ్ శాతం న మోదు కావడం జరిగింది. ఉద యం 11 గంటల వరకు 26.63 శాతం గా నమోదు అయ్యింది. మధ్యాహ్నం 1 గంట వరకు 44.44 శాతం 63 ,839 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మ ధ్యాహ్నం 3 గంటల వరకు 57.69 శాతం.. 82,880 మం ది ఓటర్లు ఓటు హక్కు విని యోగించుకున్నారు. సాయం త్రం 5 గంటల వరకు 68.94 శాతం 99,038 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కున్నారు.మొత్తం గా చూసు కుంటే పురుషులు 49,256 మంది పురుషులు, 49 ,926 మంది మహిళా ఓటర్లు, ఇత రులు 1 ఉన్నారు. మొత్తం 99 183 మంది తమ ఓటు హ క్కు విని యోగించుకున్నారు. మొత్తం పోలింగ్ శాతం పరిశీ లిస్తే 70 .55 శాతం మంది పు రుషులు, 67,62 శాతం మ హి ళా ఓటర్లు, ఇతరులు 16.67 శాతం గా ...69.04 % ఈ ము న్సిపల్ ఎన్నికల పోలింగ్ శా తం నమోదు అయ్యింది.



# ఉద్యోగమేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**

**ఉట్నూర్,ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి):** గిరిజన సంక్షేమ శాఖ – ఉట్నూ ర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యోగమేళాను నిరు ద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజె క్టు అధికారి యువరాజ్ మర్మా ట్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ పరిధిలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఉద్యోగమేళా కార్యక్ర మానికి డిడి అంబాజీ, పి హెచ్ ఓ సందీప్ కుమార్, ఏ సీఎం జగన్, పైసా కో– ఆర్డినేటర్ వ సంతరావు లతో కలిసి హాజర య్యారు. ఈ సందర్భంగా ప్రాజె క్ట్ అధికారి మాట్లాడుతూ నిరు ద్యోగ యువత ఉద్యోగం మేళా ను సద్వినియోగం చేసుకుని ఉద్యోగం సంపాదించి, తమ కంటూ ఒక గుర్తింపు పొందాల ని అన్నారు. జాబ్ మేళాలో ఉ ద్యోగం పొందిన వారు పని చే యడానికి హైదరాబాద్ వెళ్లి ఉ ట్నూర్, ఆదిలాబాద్ కి మంచి పేరు తీసుకుని రావాలని తె లిపారు. వివిధ రాష్ట్రాల నుం డి, వేల కిలోమీటర్ల దూరం నుండి పెద్ద ఎత్తున నిరుద్యోగు లు హైదరాబాద్ వచ్చి ఉద్యో గాలు చేస్తున్నారని, మనకు హైదరాబాద్ వెళ్లడం పెద్ద కష్ట మైన పని కానందున అందరు ఉద్యోగం చేసి ఆర్థికంగా, సా మాజికంగా అభివృద్ధి చెందా లని తెలిపారు. తాను రాజస్థా న్ నుండి ఇక్కడకు వచ్చి ఉ ద్యోగం చేస్తున్నానని, మొద టగా తక్కువ జీతం ఉంటుం దని, అనుభవం వచ్చిన తర్వా త జీతం పెరుగుతుందని తెలి పారు. 16 కంపెనీలతో పాటు 6 ట్రైనింగ్ ఒ ప్లేస్మెంట్ ఏజెన్సీ లు ఉద్యోగ మహిళాలో పాల్గొ న్నాయని, 312 మంది గిరిజన నిరుద్యోగ యువత ఉద్యోగ మే ళాకు హాజరు కాగా 133 మం ది వివిధ ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. తాను హైదరాబాద్ లోనిఆయా సంస్థలకు వచ్చినప్పుడు ఎంపి కైన వారు పనిచేస్తూ కనిపించా లని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా ఎస్పీ




**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ తన ఓటు హక్కు ను పోస్టల్ బ్యాలెట్ ద్వారా వి నియోగించుకొని ఆదర్శంగా నిలిచారు. రాజన్న సిరిసిల్ల జి ల్లాలోని 4వ వార్డ్‌కు సంబం ధించిన ఓటు హక్కును విని యోగించుకున్నారు. ప్రతి పౌ రుడు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వి ని యో గి ం చు కోవాలని,బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి ఓటు కీల కమని జిల్లా ఎస్పీ సూచించా రు. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కా వాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్‌లో భారీగా చేరిన మో వాడ్ గ్రామస్తులు

**సర్పంచ్ కొర్కాట సుష్మతో పా టు 300 మందికి పైగా చేరిక**

**కండువాలు కప్పి పార్టీలోకి ఆ హ్వానించిన డీసీసీ అధ్యక్షు రా లు ఆత్రం సుగుణక్క**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ మండలంలోని మోవాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని చెల్కగుడా గ్రామం లో మంగళవారం గ్రామ సమ స్యలపై ఏర్పాటు చేసిన సభకు కాంగ్రెస్ పార్టీ కొమురం భీం ఆ సిఫాబాద్ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా సుగుణక్క ఆధ్వర్యంలో ఇండిపెండెంట్‌గా గెలుపొందిన మోవాడ్ గ్రామపంచాయతీ స ర్పంచ్ కొర్కాట సుష్మ, ఉప స ర్పంచ్ ఆత్రం నీలాబాయితో పాటు సుమారు మూడు వం దల మందికి పైగా కార్యకర్తల కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిల బడే పార్టీ అని గ్రామాల అభి వృద్ధి, పేదల సంక్షేమం, ఆదివా సీ గూడాల పు రోగతే మా ల క్ష్యం అని అన్నారు. పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో అనేక గ్రా మాలు అభివృద్ధికి నోచుకోలే దని, ముఖ్యంగా ఆదివాసీ గూడాలు మౌలిక సదుపాయా ల కోసం ఇప్పటికీ ఎదురుచూ స్తున్నాయని అన్నారు. రోడ్లు లేవని, తాగునీటి సమస్యలు తీవ్రముగా ఉన్నాయని, యువ తకు ఉపాధి అవకాశాలు అం ద లేదని, ఇది గత పాలకుల వైఫల్యానికి నిదర్శనమని విమ ర్శించారు. ఆదివాసీ గూడాలు సమస్యలతో మగ్గిపోకుండా, ప్రతి గూడకు అభివృద్ధి చేరేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ప్రజలు విశ్వాసంతో కాంగ్రెస్ వైపు వస్తున్నారని, మోవాడ్ గ్రామంలో జరిగిన ఈ భారీ చేరికలు ప్రజల్లో మార్పు కు సంకేతం అని, అభివృద్ధి కో రుకునే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తలుపులు ఎప్పుడూ తె రిచి ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపడితేనే గ్రా మ సమస్యలకు శాశ్వత పరి ష్కారం సాధ్యమవుతుందని, స్థానిక నాయకత్వంతో కలిసి ప్రతి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని సుగుణక్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోవాడ్ గ్రామ కాంగ్రెస్ నా య కులు ఆత్రం నగరావు, చోపాన్ గూడ గ్రామ పటేల్ కోర్కాట ప్ర కాష్, చోపాన్ గూడా గ్రామ ప టేల్ మాడవి లక్ష్మణ్, వదిగొంది పటేల్ సిడం పోత, చెల్కగుడా పటేల్ కోర్కెట లింగు, టేకం జై తు, ఆత్రం ఆనందరావు పటే ల్, ఆత్రం అంబరావు పటేల్ త దితర కాంగ్రెస్ నాయకులు, కా ర్యకర్తలు పాల్గొన్నారు.

